
రిటైరై పోయి ౧ పదిహేను సంవత్సరాలకి, తిరిగి మా ఫీసుకి వెళ్ల వలసిన అవసరమొచ్చింది. ౘ పార్టుమెంటు చాలా పెరిగిపోయింది. అన్నీ కొత్త మొహాలు. ముప్పై ఏళ్లు అ ౹డ పని చేసి పదవీ విరమణ చేసినా, బి౹ మొహంతో తచ్చాడుతూవుండగా ఓ గది ముందు, కుర్చీ మీద కూర్చుని కనిపించాడు సుర్వే. వీపు నావైపుకి వుంది, మొహం కని ంచడంలేదు కాని కూర్చున్న తీరు చూడగా నాకు తెలిసిన వ్యక్తే అనిపించింది. చటు ౹్కన ఓపేరు మెరిసింది బుర్రలో. మ షి లావెక్కి నట్టున్నాడు కాని, అది సుర్వే యే అయివుండాలని అనిపించిది. నే ఆఫీసరుగా ఆ డిపార్టుమెంటులో ఒక ప్రత్యేక గది ఆక్రమించుకున్న ఆరు ెలల్లో నాకు ప్యూన్‌గా చేరాడు సుర్వే. నే దవీ విరమణ చేసేనాటికి, పెరిగిన నా హో ాతో, అతనూ ఓ మెట్టు పెకెక్కి హవల్దా ు అయాడు. కూర్చోడానికి స్టూలు పోయి ు ర్చీ వచ్చింది.

పాత మొహం కనిపించింది. అమ్మయ్య అనుకుని, "సు ర్వే కులాసాగా వున్నావా", అని పలకరించా ు. కుర్చీలోంచి ఠీవిగా లేచాడు. ఒక్క క్ష ణం పరికించి, 'మనిషి చాలా మారిపో యారు సాబ్, గొంతుకు మారలేదు. కులాసా యేనా? అమ్మ గారు బాగున్నారా ? ా పకి పెళ్లయి పోయింది కదా? ఏ ష హర్లో వుంది?' అప్యాయంగా ప్రశ్నలు వేశా ు. జవాబులు చెప్పి, "నువ్వెలా వున్నా వు. ఆఫీసులో ఎలావుంది. పిల్లలా ?" అ న్నాను.

"మీ దయవల్ల అంతా చక్కగా వుంది. డిపార్టుమెంటు మారింది. కొత్త ఆఫీసరు. కసురుకుంటా ు ప్రతి దానికి. మనిషి "మంచివాడే కాని, మాట కటువు. తలబిరుసు. జమాదారున ్యాను.-ప్యూను వంశంలో జమాదారు చివరి హోదా - నన్ను దబాయించాలని చూస్తాడ . పాతరోజులు పోయాయి సార్."

"పిల్లలా?" తిరిగి అడిగాను. ముసి ముసి నవ్వులు నవ్వుతూ " నలుగురు" అన్నాడు. ముగ్గురు మె గపిల్లలు. ఒకర్తే ఆడది. మూడోది. పెద్ద ఐ ్యయి ఆరో క్లాసు కొచ్చాడు. ఇప్పటి నించే, కాలేజీ చదువూ




చేస్తాననంటున్నాడు. చదివించాలనే వుంది నాకూ. తెలివైనవాడు. స్కాలరుషిప్పులూ తెచ్చు కుంటాడు తప్పకుండా. అందరూ, ఆడపిల్లతో సహా, చదువు కుంటున్నారు. ఆఖరివాడు ఒకటో క్లాసు" ఎంతో గర్వంగా చెప్పాడు. "సాబ్. ఇదంతా మీచలవ అని" అకస్మాత్తుగా వొంగి దండంపెట్టాడు. "నాచలవేమిటి, సుర్వే. అంతా భగవదేచ్ఛ : నీపూర్వ జన్మ సుకృతం. ఈ జన్మలో నీ మంచితనం' అన్నాను నేనేదో మహాఋషినే, జ్ఞానినో అయినట్టు. నిజంగా నాకు భగవంతుడి ఇచ్ఛలోనూ, పూర్వ జన్మ సుకృతంలోనూ అట్టే నమ్మకం లేదు. "ఒకరో ఇద్దరో. అంతకి మించి వద్దనే వొద్దు" అని ప్రభుత్వం ఘోషిస్తూ వుండగా నలుగురు పిల్లలా అనే వాడినే, ఇది సుర్వే కాక మరెవరయినా ! దండంపెట్టి, ఇదంతా మీచలవే అని సుర్వే అంటే, సుభాషితాలు వల్లించడం మినహా ఏమీ అనలేకపోయాను.

సుర్వే నిజంగానే చాలా మంచివాడు. ఆఫీసులో ప్యూన్లందరూ ఫైళ్లు పట్టుకొస్తాముకాని, ఆఫీసర్లకి టిఫిను, టీ తిసుకురాము కాంటీనునించి : ి కి మంచి నీళ్లు కూడా తెచ్చి పెట్టము. అది మా డ్యూటీకాదు అని పేచీ పెట్టిన రోజుల్లో అడక్కుండానే, టైముచూసి టీ ప  తెచ్చి పెట్టేవాడు. మాయింటికి వచ్చి, అ ప్పు డప్పుడు సహాయంచేస్తూ వుండేవా  అన్నిటిని మించి, నాతో పనుండి క  కోడానికి వచ్చిన వారెవరి దగ్గిర  మామూళ్లు వసూలు చేసేవాడు కాదు.  మూడు నెల్లు శలవలో వెళ్లినప్పుడు  వచ్చిన మరో ప్యూను, మూడు నెల  నాలుగువందలు ఆర్జించాడని తెలి ంది. దానా దీనా, అప్పుడప్పుడు సుర్వేతో  ఖానీ కొట్టడం అలవాటయింది. అతను తన కష్టసుఖాలు చెప్పుకునేవాడు  తో. కొంకణిలో తనకి ఆరెకరాలు పొలమ ున్నా, అందులో పండేది కుంటుంబం తిండికే చాల నందువల్ల, తను బొంబాయి వ చ్చి ప్యూనుగా చేరుకున్నాట్ట. భార్యతో సహ తన కుటుంబం 'గామ్' లోనే వున్నట్టు, ఉద్యోగంచేస్తూ, ఆర్జించిన సొమ్ములో స గానికి పైగా 'గామ్' కే పంపిస్తున్నట్టు చాలా  

# నా కర్తవ్యం పాలించానా?

సోమంచి యజ్ఞన్న శాస్త్రి

చెప్పాడు. నిజానికి ఇది కొంకణ ప్రదేశంలో సామాన్య గాథే.

ఓ రోజు సాయంకాలం నే ఆఫీసు విడిచేసమయానికి, మొహం జ వేలా పెట్టి, 'సాబ్, మీతో మాట్లాడాలి, ఒనిమిషం కూర్చుంటారా' అన్నాడు. తప్పకుండా చెప్పు "కూచున్నాను. ఎలా ప్రారంభించాలా అని ఒక్షణం తటపటాయించి," మళ్లీ పెళ్లి చేసు కుందామను కుంటున్నా అనేశాడు తొందరగా. నాకోపాకు తగిలి ట్టయింది. ఎన్నో మార్లు తన భార్య ఎంత మంచిదయినది, ఎంత ణకువగ అప్యాయంగా, తన తల్లిని కనిపెట్టి చూసుకుంటున్నదీ, సగర్వంగా చెప్పేవాడు. అరమరికలు లేని అత్తా కోడళ్ల సమరస్యాన్ని నేనూ మెచ్చుకునే వాడిని. అకస్మాత్తుగా మరో పెళ్లి చేసు కుంటానన్నాడు యేమిటి? ఇది కూడనిపని సుర్వే! నీ భార్య చేసిన అపరాధమేమిటి? నీప్రేమ పోయిందా?'

' కాదు సాబ్ ' ఆ గామ్ నా భార్య లాటి గుణవంతురాలు లేదు."

"అయితే ?"

"పిల్లలు లేరుసాబ్ వంశం నిలపాలి"

"అవన్నీ పూర్వ కాలపు మాటలు"

"అని, మాఅమ్మ, మొదట ఈమాట ఎత్తి నప్పుడే చెప్పాను. కాని, ముసిలిది. అర్థంచేసుకోలేదు. "గామ్ " కి వెళ్లి నప్పుడల్లా పోరు. మాష్టార్ని పట్టుకుని, ఉత్తరాలు వ్రాయించడం మొదలెట్టింది. ఇప్పుడు నా భార్య, ఆవిడతో కలిసి ఒత్తిడి చేస్తోంది. రెండు నెలల్నించి, పిచ్చెక్కి నట్టవుతోంది, సాబ్. పిల్లలు లేని ఇల్లే మిటంటారు"

"అంత పిల్లలే కావలిస్తే పెంచుకో"

"నేనదే చెప్పాను. నీకు పుట్టక నాకూ పుట్టక పరాయి కుర్రాణ్ణి ఎవర్నో పెంచు కోడమెందుకు? మళ్లీ పెళ్లి చేసుకో. నువ్వు నామొగుడివి. నీ పిల్లాడు నాపిల్లాడవుతాడు పెంచు కున్న వాడు ఆస్తికి వారసుడవుతాడు కాని, మనపిల్లాడుకాడు" అని పట్టు పట్టింది. ఓవారం రోజుల క్రితం, అమ్మా నాభార్యా కలిసి, మరో పిల్లని కూడా చూసారు.

"కొత్త భార్యకి పిల్లలు పుట్టక పోతే"

"ఆవంశంలో ప్రతి ఆడదీ చాలా మంది పిల్లల్నే కనేదిట !

"నీ భార్యకి చాలా అన్యాయం చేస్తావు, సుర్వే. సవతిని, పక్కలో బల్లాన్ని చేర్చడం ఎంత మాత్రం భావ్యంకాదు.

"నన్నేం చెయ్య మంటారు సాబ్. మా అమ్మని తోసిపుచ్చే శాను గాని, పెళ్లాం పోరు పడలేకుండా వున్నాను."

"భార్య బ్రతికి వుండగా రెండో పెళ్లి చేసుకోడం, అపరాధం, నిన్ను జైలుకి పంపొచ్చు.

"మా వాళ్లు వాకబుచేశారు సాబ్. పోలీసులకి అయిన వాళ్లెవరో ఫిర్యాదు చేస్తే గాని, వాళ్లు పట్టించు కోరుట మాగామ్‌లో ఎవరు ఫిర్యాదు చెయ్యరు. మహా అయితే మావూరి పోలీసుకి ఇరవై రూపాయి లిచ్చు కోవాలి "

"ఘోరం. స్త్రీ స్వాతంత్ర్యానికి భంగం కలుగుతోంది. ఆడదాని మీద అత్యా చారమిది. నువ్వు నచ్చ చెప్పాలి."

"అదిప్పుడు నాకు చేతనయిన పని కాదు సాబ్ - గామ్ నించి నా భార్యని తీసుకొస్తా. మీరు బోధించి చూడండి."

ఇదేం తద్దినంరానాకు అనుకున్నా మనసులో. ఆఫీసులో కాగితాలమీద ఆర్డర్లు వ్రాయడమొచ్చుకాని, వాదించి, మనసు మార్చడం నాకట్టే తెలిదు. కాని భార్య వుండగా రెండో పెళ్లి అత్యాచారమని మన స్పూర్తిగా నమ్మాను కనక సరే అనక తప్పలేదు.

సుర్వే మా ఆవిడకి నమ్మిన బంటే. రెండో భార్యని, సంతానంకోసం అతను స్వీకరించ బోయేవైనం మా ఆవిడకి చెప్పాను. నాకంటే ఎక్కువ చలించి పోయింది. ఈ రెండో పెళ్లిళ్లు అరికట్టి పారెయ్యాలంది. అలా పెళ్లిచేసుకో దలచుకున్న వాళ్లని జైలుకి పంపించెయ్య వలసిందే అంది. నాకంటె మా ఆవిడకి ఆధునిక భావాలు ఎక్కువ చెప్పను కాని, వాదనలో ఘాటెక్కువ. మొహం జేవురించడం చూసి, వేళా కోళం లోకి దింపి సముదాయిద్దామనుకుని,

"ఆర్థికంగా కూడా ఇది కానిపనే ఆఫీ సర్నయి, ఇంత జీతమొచ్చినా, ఒక్క భార్యనే భరించలేకుండా వున్నానే, సుర్వే ఒక ప్యూన్ జీతంతో ఇద్దరు భార్యలని ఎలా పోషిస్తాడా అన్నదీ ఆలోచించవలసిన విషయమే'' అన్నాను. "మీకన్నీ వేళాకోళాలే. స్త్రీలకి జరిగే అత్యాచారాలని గురించి అలా చులకనగా మాట్లాడకండి" అని నన్ను కసిరింది. సరే సరే. సుర్వే భార్యని పిలుచు కొస్తానన్నాడు

వాళ్లిద్దరితోటి నేనూ, నువ్వూ కూడా మాట్లాడదాం" అన్నాను.

సుర్వే భార్యని తీసుకొచ్చాడు. అందగత్తె కాదుకాని, కను ముక్కు తీరు చక్కగానే వుంది. యవ్వనంలో. ఆరోగ్యవంతురాలు గానే కనిపించింది 'గామ్' నించి వచ్చిన ఒకస్త్రీ తో ఏవిధంగా వాదన ప్రారంభించాలో నాకు పాలు పోలేదు

"సాబ్. మా ఆయన మరో భార్యని తెచ్చు కోవాలి. మీరు దైవ సమానులు. ఆయన ఉద్దేశం మీ అనుమతి లేనిదే చేసుకోనంటున్నాడు. అనుమతి ఇవ్వండి దీవించండి పిల్లలుకల గాలని" అంది. తడబడకుండా. పలుకు స్పష్టంగా వుంది. మాట్లాడిన మరాఠీ భాష యాసగా వున్నా.

"నీకే పిల్లలు కలగాలని దీవిస్తానమ్మా. నీ సవితి కెందుకు?"

"సాబ్, నన్ను చాలా మంది "బ్రువాలు, సంత్ మహరాజులు" దీవించారు. ఉపవాసాలు చేశాను. వ్రతాలు చేశాను. తీర్థయాత్రలు చేశాను. భక్తితో దైవాన్ని కొలిచాను. నాకా అదృష్టం ఈ జన్మలో లేదని తెలిసిపోయింది. మీరు చాలా మంచివారు. దీవిస్తారు. కాని, లాభముండదు. మాఆయన ఇప్పుడు యవ్వనంలో వున్నాడు. మరో స్త్రీ వల్ల సంతానం కలుగుతుందని ఆశవుంది. అనుమతివ్వండి. దీవించండి. మాకాపురం నిలబెట్టండి" అంది.

చదువుకోని ఒక గ్రామీణ స్త్రీ అంత స్పుటంగా చెప్పడం నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. మనసులో మెచ్చుకుంటూనే అన్నాను "సవితిని తెచ్చుకుని కాపురం నిలబెట్టు కోడమేమిటి? కావాలని కొరివితో తలగోక్కునే వారెవరూ వుండరు. కోరి, సవితిని తెచ్చు కోడమూ అంతే. పిల్లలు కలగకపోవడానికి లోపం నీ కాక పోవచ్చు. ఇంకో భార్యనిచేసుకున్నా, నీభర్త వల్ల సంతానం కలగకపోవచ్చు".

"బాబుగారు, మీరు తెలిసిన పెద్దలు. నాకవా ధ్రైవనమానంలు. మందిచ్చినా జబ్బు కుదరదేమోనన్న సందేహంతో, మందిప్పించడం మానేసి, బాధతో చావు, అనిఎవర్రైనా వెదిలేస్తామా?"

ఈ ప్రశ్న నన్ను నిజంగా 'చిత్తు'చేసింది. సుర్యే భార్య చాలా తెలివైనదే అనడానికి సందేహమేమీ లేదు.

"నీ ఉపమానం సరి అయినదికాదు. ఓ సవితి ఇల్లు చేరితేనే నీకు ప్రమాదం. ఆవిడకి పిల్లలు పుట్టి, ఇంటి మీద పెత్తనమంతా వారి హస్తగతమవడం నీకు నిజంగా ముప్పు. నీకు చాలా అన్యాయం జరిగి పోతుందనే మాబాధ."

"బాబు గారూ, మా ఆయన చాలా మంచివాడు. మావూళ్లో మొగుళ్లందరూ పెళ్లాల్ని అప్పుడప్పుడు బాదుతూ వుంటారు. ఆయన, పెళ్లయి పదేళ్లు దాటినా, ఒక్క నాడూ పల్లెత్తు మాటన్నా అనలేదు. ఇంకో భార్యని తెచ్చుకోడానికి ఎంత భాధపడుతున్నాడో చూశారు గదా! పిల్లలు లేరని వెదిలి పెట్టేస్తానని అనడం లేదు. సవితి వచ్చినా, నాకేనాడూ అన్యాయం జరగదని నాకు చాలా నమ్మకముంది."

"వెదిలెయ్య లేదని సంతోష పడడమెందుకు? మీలో మారు మనువు లేదా?, ఇంకొకరిని వివాహమాడ లేక పోదువా?" నా జ్ఞానం, నాలాజిక్కు అంతా ప్రయోగించాను..

"సాబ్. మారు మనువుండేది. కాని బ్రాహ్మల్ని చూసి, మేమూ ఆపద్దతి చాలా మటుకు వెదులుకున్నాము. నేసాహసించి, ఆపని చేద్దామనుకున్నా, పిల్లలు పుట్టని దాన్నని పేరు పడిపోయిన తరవాత, మంచి వాళ్లు నన్నెందుకు చేసుకుంటారు. మాగ్రామాల్లో ఎక్కడా కుదరదు. కాదంటే ఏ పట్నంలోనో, ఏ త్రాగుమోతో నాకు దొరకొచ్చు. ఇప్పుడు ఇష్టంతో, గౌరవంగా, బతుకున్న దానికి, నాకెందుకా నీచపుస్థితి. ఏవిధంగా ఆలోచించినా, సవితిని సంపాదించుకుని, దానికి పిల్లలుకలగాలని కోరుకోడమే నాకు ఉత్తమం. పైగా, ఆయననన్ను తరిమెయ్యడు. ఇంత ఆప్యాయంగా చూసుకుంటున్న మనిషిని వెదులుకుని నేనూ వెళ్లను. అన్నిటి కంటె ముఖ్యం నావాళ్లు అనుకో గలిగిన పిల్లలు నాకూ కావాలి."


"ఆడదానికి పిల్లల్ని కనిపెంచడమే ప్రధానమా? స్త్రీ పిల్లల్ని కనే యంత్రం కాదు!"

నిజమే సాబ్. కాని పిల్లల్ని కనే శక్తి ఆడదానికి కాక మరెవరికుంది చెప్పండి. పిల్లల్ని కనిపెంచడం చదువుకున్న వాళ్ళు వారికి ప్రధానం కాకపోవచ్చును. కాని మాగ్రామాల్లో బీదకుటుంబం స్త్రీలకి అదే ముఖ్యం. అదే రక్షణ."

ఒక సమాజపరిస్థితులని, ఒక వ్యక్తి మనోభావాలని అర్థంచేసుకుని సమన్వయం చేసుకోలేని ఆధునిక భావాలు, పురోగామి దృష్టి పద్ధతులు మనల్ని ఏ దారిని పట్టిస్తాయో తెలీలేదు. సుర్యే భార్యతో వాదించి, ఆవిడమనస్సు మార్చి, "పురోగామి దృష్టి" మార్గానికి మళ్లించగల శక్తి నాకు లేక పోయింది. కేవలం, "నేను ఒప్పను" అని చెప్పి పంపించెయ్యడంవల్ల లాభమేమున్నా వుంటుందా? ఏదో కాని పనిలో, సిద్ధాంత వ్యతిరేకమైన పనిలో భాగస్తుడిని కాలేదు అన్న మనస్సంతృప్తి తప్ప దానివల్ల నేసాధించ గలిగినదేమీ ఉన్నట్టు తట్టలేదు. ఈ పరిస్థితిలో ప్రతిఘటించడం కంటే ఉన్నంతలో మెరుగువరచడానికి ప్రయత్నించడమే మంచిదనిపించి, "సుర్యే, ఒక్క షరతుమీద ఒప్పుకోగలుగుతాను. నీ రెండోభార్య వల్ల నీకు సంతానం కలిగినా, ఈ భార్యని ఏనాడూ చిన్న చూపు చూడనని, బాధపెట్టనని మాటియ్యి"

"సాబ్. మా అమ్మతోడు. మీ పాదాలతోడు. ఏ పరిస్థితుల్లోనూ దీనికి కష్టం కలగనివ్వను."

ఇది సవ్యమేనా అని మనసు ఇంకా పీకుతున్నా, హృదయపూర్వకంగానే ఆశీర్వదించాను." నేనెవరిని అనుమతి యిచ్చేందుకు? నీకు సంతానం కలగాలి. మీరందరూ సుఖంగా వుండాలని దీవిస్తున్నా. వెళ్లండి" అని పంపించాను.



వంశం నిలపడానికి సంః నం
కావాలనుకోడం, బూజు పట్టిన భా మే.
మూఢాచారమే. ఆభావం రూపు ః ాపి.
సాంఘిక పరివర్తనం తెస్తానని ః కుం
కట్టడానికి నాకు సామర్థ్యముందా? నా
ఒప్పుదలకి నా అసమర్థతే కరః మా?
ఎక్కడో తెలుగుదేశంలో పుట్టి, గాలి వ ఋన
బొంబాయి వచ్చిపడి, కొంకణ ఃఖ గపు
సామాజిక పరిస్థితులని అవగాహన అ ఋన
చేసుకోక, నా దగ్గిర పనిచేస్తున్న ఒక ఫ ్యను
ఆధారంగా ఆధునిక భావాలకి అనుగు ంగా
ఆ సమాజాన్ని మలచగలనా? నేలవి ిచిన
సాము చెయ్యగలనా? అలా చెయ ్యడం
మంచిదేనా? ఈ భావాలు నన్ను ాలా
కాలమే బాధించాయి.

* * *

"సుర్వే. నీ మొదటిభార్య మీ ఎమ్మ
దగ్గిరే 'గాంలో' వుందా?"

"లేదుసాబ్. ఇద్దరుపిల్లల్ని మాసి
మా అమ్మ సంతోషంగా పోయింది నా
భార్యలిద్దరూ నాదగ్గిరే వున్నారు. అక్కా
చెల్లెళ్లకంటే అన్యోన్యంగా వుంటారు. ఆఖరి
ఇద్దరి పిల్లల్ని నా మొదటి ార్యే
పెంచుతుంది".

నే దీవించినది సవ్యమో అపస ్యమో
ఇప్పటికీ సిద్ధాంత రూపంలో తేల్చు కోలేక
పోతున్నాను. సమాజ ప్రగతిని క్రా క్షించే
ఆధునికునిగా నా కర్తవ్యం నిర్వహి చానా
అన్న సందేహం, నా అశక్తతని కప్పి ుచ్చు
కోడానికి ఏదో సమర్థనలు శోధించ కోడం
లేదుగదా అన్న సంకోచం, ప్రగతి అని
పించుకునే పరిణామానికి, ప్రతే కంగా
ఎవరికీ హాని కలిగించక, ఒక కుటుం ానికి

సంతృప్తి. సంతోషాలు కలి ించే
సాంప్రదాయక భావాలకి, ప్రవర్తనకి ఘర్షణ
ఏర్పడితే, ఆ సంధిగ్ధం ఏ ధంగా
పరిష్కరించుకోవాలి అన్న ప్రశ్నే
నన్నప్పుడప్పుడు కలవరపెడు తూనే
వున్నాయి. కాని ఆనాడు, ప్రమాదాని ః దారి
తియ్యగల నేలవిడిచిన సాము చెయ లేదని,
ఒక కుటుంబం సంతోషంగా, ృప్తిగా
మనడానికి నే తోడ్పడ్డానని ఆనంద తోనే
ఇల్లు చేరుకున్నాను.

# జ్వాలా ఖడ్గం

మండుతున్న మంచు పర్వతం
వెన్నెముక మీద
మృత్యు శిఖరం నీడల నృత్యం ఎందరు చూడగలరు?
నల్లత్రాచులా భూంకరిస్తున్న చీకటి గుండెలపై
క్రాంతిఖడ్గం మెరుపుల ఉరుముల జాడలు ఎంతమంది
చూడగలరు
మహాసముద్రాల పరవళ్ళ హోరులో వినిపిస్తున్న
చరిత్రలను ఎందరు పసిగట్ట గలరు.
పచ్చని పరికంకుల్లోంచి కొడవళ్ళు మొలకెత్తడం
ఎంతమందికి తెలుసు
శాంతిని తింటూ విశ్రాంతిని మరచి హాయిని పంచే
ఆమహావృక్షం నిశ్శబ్దంగా చెప్పే సమర వీరుల త్యాగాల
విప్లవ గీతాలు ఆకులపై నుంచి గర్వంగా రాలేనీటి బిందువుల
గుండెలో దాగున్న సందేశం ఇంకా అవసరమేనన్న
నగ్నసత్యాన్ని ఎందరు గుర్తించ గలరు?
ఆమహావృక్షం ఎన్ని స్పందనలు ఎగసి ప్రాణం పోసిందో
ఎన్నెన్ని నేత్రగర్భ జలజ్వాలలు దీని దాహంతీర్చాయో
ఎన్నెన్ని చరిత్రల అగ్నిపుష్ప సువాసనలు అనంత పథికుల
పరిశోధనా వీక్షణాగ్నులను చల్లార్చాయో
ఎంతమంది మస్తిష్కంలో చెరగని చిరంతన - చరిత్రగా
నిలచిందో?
ఈవేదనా వేదనాలు ఎన్ని గుండెలోతుల్లో దాగుందో
చెవిటివాని ముందు నాభావనా శంఖ నాదాలు నిశ్శబ్ద శబ్దాల
మధ్య
జ్వాలా నాటికల అక్షర ప్రహారాలు!
ఆకాశంలో అంతఃపురాలను నిర్మించుకొని వీరు
జీవితాన్ని అంతరిక్ష అణుయంత్రపు కనురెప్పల కావలాతో
ఎంతకాలం బ్రత గ్గలుగుతారు.
పాడుపడ్డ ప్రహరీ గోడలపై నరాలు సడలిన
వృక్షజాతిపై అగ్నిపూల పరిమళాలను వీరు పసిగట్టలేరు!
అగ్ని వీణా తంత్రులు వినిపించే భవిష్యత్
విరబూసే కిరణతరంగాలు చెప్పే జాతకాల
పరిభాషను అర్థంచేసుకొనే వారెవరు?
ఈపాడుపడ్డ ఆలయాన్ని పునరుద్ధరించడం నీశక్యంకాదు
ఎందుకు నీకు ఈ సంఘర్షణా ఘర్షణల వేదన!
జనధర్మ శక్తి మంత్రంతో రుధిరవీణను మీటు
యుక్తిబాణంతో తమోవ్యూహాన్ని ఛేదించు!
నీకోసం సిద్ధం చేశామని మురిసిపోతున్నారు ఈశిలువ!
అది తమమెడకు తాడై చుట్టుకొంటున్న కొండచిలువ!!

ఎల్లోరా